December - 2021

ప్రకృతి వ్యవసాయంపై సదస్సు

కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

తిరుపతి రూరల్, నవంబర్ 30 (ప్రభన్యూస్):: రాస్-కృషి విజ్ఞాన కేంద్రంవారు తిరుపతి రూరల్ వేమూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంపై, సీతి అయోగ్ వారు ఏర్పాటు చేసిన సదస్సును ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ద్వారా రైతులకు చూపారు. ఈ కార్యక్రమం డిల్లీలో జరిగిందని కెవికె శాస్త్రవేత్తలు తెలిపారు. కార్యక్రమంలో సీతి అయోగ్ మైస్ చైర్మన్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలన్నారు. కెవికె శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్, 20 మంది వేమూరు రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Wed, 01 December 2021
https://epaper.prabhanews.com/

← 6 Andhra Nadu....

ఇంధన వనరుల వినియోగంపై అవగాహన

వెదురుకుప్పం, ఆంధ్రవాకు, డిసెంబర్6: మండలంలోని గొడుగు చింత పంచాయతీకి సంబంధించిన చవప పల్లి గ్రామంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి శాస్త్రవేత్తలు సుధాకర్ దివ్య రామ్‌కుమార్ కలిసి వెదురుకుప్పం మండలం వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ గ్రామ వ్యవసాయ అధికారి ఉత్తర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రామ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ మోటర్లు, ఫ్రూట్స్, సోలర్ మోటర్లు ,నిర్వహణ వాటి ఉపయోగం లో ఇంధన ఆదా కు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు అదేవిధంగా శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యానవన పంటలు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించి గర్తించబడిన పురుగులు, తెగుళ్ల ఆరికట్టేందుకు కావలసిన సూచనలు అందించారు, అదే విధంగా గ్రామంలో కంది, బంతి ,మామిడి పంటల్లో సందర్శించి రైతులకు తగు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రామ్ కుమార్, సుధాకర్, విజయ్ భాస్కర్, ఉత్తర్ రెడ్డి ,నాలంటీర్ నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

ఈనాడు epaper.eenadu.net

సేంద్రియ ఎరువులతో సారవంతం

విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రేగింగుంట: రైతులు సేంద్రియ ఎరువుల వాడకంతో నేల సారవంతం అవుతుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా రాస్ కేవికే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు, పురుగు మందుల వల్ల నేల సారం తగ్గిపోతుందన్నారు. ఈ కారణంగా భూమిలో సూక్ష్మజీవులు, వానపాములు, వివిధ రకాల పంటలకు మేలు చేసే పురుగులు కూడా నశించిపోతున్నాయన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా సేంద్రియ ఎరువుల వాడకం ఒక్కటే మార్గమని, ఇందుకోసం ప్రతి రైతు ఎకరాకు 8 నుంచి 10 టన్నుల పశువుల ఎరువు, 5 టన్నుల వర్మీ కంపోస్టు, 200 కిలోల వేపపిండి, 200 కిలోల ఆముదం పిండి, 200 కిలోల జీవన ఎరువులు వాడాలని సూచించారు. ఈ విధానం వల్ల భూమిలో సారం పెరిగి, పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రామ్ కుమార్, సుధాకర్, విజయ్ భాస్కర్, ఉత్తర్ రెడ్డి ,నాలంటీర్ నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

Date : 06/12/2021 EditionName : ANDHRA PRADESH(CHITTOOR.)
PageNo : 06

మంచు కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రేగింగుంట: మంచు కాలంలో వరి ఆకులపై మచ్చలు ఏర్పడి మెల్ల మెల్లగా అల్లుకుంటుంది. అలా ఒకటి ఒకటి కలిస్తే పైరు ఎండిపోతుంది. దీనికి ట్రైకైజోల్ 0.6 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చు. ఉల్లికోడు ఆశిస్తుంది. నివారణకు 15 నుంచి 20 రోజులకు కార్బోఫేరాన్ 3జి గుళికలను ఎకరాకు 8 నుంచి 10 కిలోలు చల్లాలి.

- డాక్టర్ శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం

ఉత్తరాంధ్ర

రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో నేలల దినోత్సవం

ఆధునిక పద్ధతులతో చీడపీడల నివారణ

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వెదురుకుప్పం: రామంలో ఆధునిక పద్ధతులు అవంబించి ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. కెవికె మండలంలోని పులిబాకపల్లెలో గ్రామంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, జైకాసెన్-జైజవాన్ ఆధ్వర్యంలో రామంతి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామంతిలో అధిక దిగుబడులు సాధించాలంటే కాన్సుయ విధానాలు అవలంబించాలని పేర్కొన్నారు. రామంతి సాగులో చీడపీడలు ఖనించుటంలో యాజమాన్య పద్ధతులను అవలంబించడం ద్వారా చీడపీడలను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో కేవికె శాస్త్రవేత్త రామకుమార్, రైతులు పాల్గొన్నారు.

RASS-KVK celebrates 'Jai Jawan Jai Kisan' campaign

HANS NEWS SERVICE
TIRUPATI

RASS – Krishi Vigyan Kendra (KVK) has been celebrating the 'Jai Jawan Jai Kisan' campaign from December 23 – 25 as part of Azadi Ka Amrit Mahotsav. The objective behind the campaign was creating awareness about latest farming technologies, crop varieties and good agricultural practices to sustainable agriculture among the farmers. As part of it, the birth anniversary of former Prime Minister Chaudhary Charan Singh and Farmers' Day were celebrated at the KVK.

Speaking on the occasion, Dr S Sreedhanadh, Senior Scientist & Head of the Centre, explained the programmes being implemented by the KVK for farming community and distributed high-yielding sunflower seeds and medicinal plants to the farmers for conducting demonstrations. He also explained about management practices to be followed in sunflower and sesame crops, high yielding varieties, importance of seed treatment, weed control, irrigation management, fertilizer management, pest control and importance of soil testing.

Dr Srilatha, Scientist, Home Science, explained about mushroom production, nutri garden management and drudgery reduction technologies for farm women. She also briefed about the importance of cleanliness and hygiene at home and farm as part of Swachhata campaign.

A Pallavi, Scientist, Horticulture, explained about production of vermicompost, use of azolla and importance of different types of medicinal plants in daily human life. T Rama Kumar, Scientist, Agricultural Extension, explained about the precautions to be taken while using farm machinery and briefed about maintenance tips for fuel-saving during farming.

It was attended by scientists of Krishi Vigyan Kendra Village agricultural scientists, Agricultural polytechnic students and 75 farmers from Nagari and Pratur Mandals.

ఈనాడు : Eenad... epaper.eenadu.net

Main Edition | CHITTOOR | SUN MAG

Suicide: అమ్మ పిలిచిందంటూ

వేరుసెనగలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రకృతి సాగుతో అధిక లాభాలు

మాట్లాడుతున్న మల్లికార్జునయ్య

రేగింగుంట: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన జీవితమే కాకుండా అధిక లాభాలను అర్జించవచ్చని రైతులు శిక్షణ కేంద్రం ఒక సందేశమని మల్లికార్జునయ్య అన్నారు. మండలంలోని కరకంబాడి పంచాయతీలోని రాస్ కేవికే గురువారం ప్రకృతి వ్యవసాయంపై ప్రధాని మోదీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కేవికే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, వ్యవసాయాధికారులు పుష్పాంజలి, శేషకళ, సరళ, కేవికే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సాక్షి Fri, 17 December 2021
https://epaper.sakshi.com/c/65987528

మెళకువలతో పట్టు పెంపకంలో అధిక లాభాలు : కెవికె శాస్త్రవేత్త పద్మజ

వెదురుకుప్పం, డిసెంబర్ 26 (ప్రభవార్త): శీతాకాలంలో కొన్ని మెళకువలతోపాటు పలు సూచనలు పాటిస్తూ పెంపకంలో అధిక లాభాలు ఆర్జించవచ్చని తిరుపతి రాస్‌కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పద్మజ పేర్కొన్నారు. మండలంలోనిఅగరాలకాండ్రిగ పంచాయతీ పరిధిలో పి ఒంటిల్లులో శీతాకాలంలో మల్బరీ తోట నిర్వహణ, పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతాకాలంలో ముసు అధికం కావడం వలన మల్బరీ ఆకులు దిగుబడి తగ్గుతుందన్నారు. ప్రస్తుతంఉష్ణగ్రతలు అధిక భరి ఉండని రైతులు మెలుకువలు పాటించడం పట్టు పురుగులు పెంపకానికి అధిక లాభాలు పొందవచ్చన్నారు. క్షేత్రసహాయకులుమల్లి ఆకులకు పట్టే తెగుళ్ల వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

పట్టుపురుగుల పెంపకంలో జాగ్రత్తలు అవసరం

వెదురుకుప్పం; డిసెంబర్28 (ప్రభన్యూస్) రాస్ కృషి విజ్ఞాన కేంద్రము తిరుపతి వారు వెదురుకుప్పం మండలం ఒంటిల్లు గ్రామము నందు పట్టు రైతులకు శీతాకాలంలో మల్బరీ తోట లో మరియు పట్టు పురుగులపెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలగురించిశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పట్టు శాస్త్రవేత్త పద్మజ రైతులకు మల్బరీ సాగుపై పలు సూచనలు ఇచ్చారు. పట్టుపురుగుల పెంపకములో గదిలో ఉష్ణోగ్రత తేమ శాతాన్ని చూసుకుంటూ పట్టుపురుగుల కు రోగాలు సంక్రమించకుండా ఉండేందుకు సున్నం, విజేత సప్లిమెంట్, క్యాప్ టాప్ మందును వాడాలని సూచించారు. పట్టు గూళ్ళు కు అధిక రేట్లు ఉన్నాయని కనుక రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని అధిక దిగుబడులు పొందాలంటే రైతులకు సూచించారు.

ఈనాడు : Eenad... epaper.eenadu.net

Main Edition | CHITTOOR | SU

Ts News: విజ

రాస్ కేవీకేలో రైతు దినోత్సవం

విత్తనాలు, మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రేగింగుంట, నూజెవీడు: తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులు వ్యవసాయంలో రాసాయనాలకు రాస్ కేవికే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాస్ కేవికేలో రైతు దినోత్సవాన్ని మండలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో విచ్చలవిడిగా రసాయనాలు వాడటం వల్ల భూమిలో సారం తగ్గిపోతుందన్నారు. దీనివల్ల వానపాములు, సూక్ష్మజీవులు, వివిధ రకాల పంటలకు మేలు చేసే పురుగులు కూడా నశించిపోతున్నాయన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా సేంద్రియ ఎరువుల వాడకం ఒక్కటే మార్గమని, ఇందుకోసం ప్రతి రైతు ఎకరాకు 8 నుంచి 10 టన్నుల పశువుల ఎరువు, 5 టన్నుల వర్మీ కంపోస్టు, 200 కిలోల వేపపిండి, 200 కిలోల ఆముదం పిండి, 200 కిలోల జీవన ఎరువులు వాడాలని సూచించారు. ఈ విధానం వల్ల భూమిలో సారం పెరిగి, పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రామ్ కుమార్, సుధాకర్, విజయ్ భాస్కర్, ఉత్తర్ రెడ్డి ,నాలంటీర్ నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

గుంటూరు రైతులు రాస్ విజ్ఞాన కేంద్ర సందర్శన

రేగింగుంట,డిసెంబర్ 29 (ప్రభన్యూస్): గుంటూరు రైతులు రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. గుంటూరు జిల్లా వరసాధాన్యేతర నుంచి ఆత్మ సెంటర్ మెంట్ ఫర్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ విజ్ఞాన యాత్రలో భాగంగా 30 మంది రైతులు వరకుబాలీలోని రాస్ కె.వి.కె ను సందర్శించారు. రాస్ పట్టుపురాగ శాస్త్రవేత్త పద్మజ గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీలత, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాము కుమార్ పట్టు పురుగుల పెంపకం, వివిధ రకాల కొమ్మ మొక్కలు వాటి ఉపయోగాలు గురించి తెలుపుతూ వ్యవసాయంలో క్రమంగా తగ్గుతున్న పరిణామాలు పట్టుగూళ్ళను పెంపకం, కె.వి.కె యొక్క కార్యాచరణ ప్రణాళిక, కె.వి.కె వారు రైతులు, రైతు మహిళలు కార్యక్రమాలను వివరించారు. కె.వి. కె లో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, వాటి మొక్కలు, వివిధ పేపర్ల గురించి వివరించారు. కె.వి.కె క్షేత్రంలోని ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు అందర్ స్పర్శంద మొత్తం అధికారులు

ఆంధ్రప్రభ Thu, 30 December 2021
https://epaper.prabhanews.com/